సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :60,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, మంగళవారం 17 - 03 - 2026




## ఇరాన్ అబద్ధపు ప్రచారానికి AIని వాడుతోంది

- ఇరాన్ దేశం తన సైనిక బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి మీడియా మానిప్యులేషన్, కృత్రిమ మేధ ను ఒక ఆయుధంగా వాడుకుంటోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు.



ఇరాన్ దేశం తన సైనిక బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి మీడియా మానిప్యులేషన్, కృత్రిమ మేధ ను ఒక ఆయుధంగా వాడుకుంటోందని మిగతా 2లో

## పిల్లలను చంపే నేరస్థున్ని లేపేస్తాం: ఇరాన్

- ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఉనికిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



టెహ్రాన్: ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఉనికిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆయన ప్రాణాలతో ఉన్నారా, లేరా? ఉంటే ఎందుకు బయిటకి రావడం లేదు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇరాన్ కీలక ప్రకటన చేసింది. మిగతా 2లో

## హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం

అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన గవర్నర్
హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు.
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.
శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు.



హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రజాకేంద్రీకృత పాలన ప్రభుత్వం విధానమని అన్నారు. మిగతా 2లో

## ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని

- చిన్నారులకు రంజాన్ కానుకలు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి అజహరుద్దీన్. చిత్రంలో మంత్రి పొంగులేటి
- సంక్షేమ పథకాల్లో మైనారిటీలకు సింహభాగం.. వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ముస్లిం సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- కొన్ని రాజకీయ శక్తులు మతాల పేరిట సమాజాన్ని విభజించి, ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.
- హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
- "ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా నిలబడదాం" అని రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు.

**ఐకమత్యమే అభివృద్ధికి ఇంధనం: సీఎం రేవంత్**

**తెలంగాణలో గంగా-జమునా తెహజీబ్ వర్ధిల్లుతోంది**



ముస్లిం సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ శక్తులు మతాల పేరిట సమాజాన్ని విభజించి, ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన మిగతా 2లో

## "బీజేపీ నా ఇల్లు. పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్‌లా ఎప్పుడైనా రావొచ్చు, వెళ్లొచ్చు"



- మోడీ, అమిత్‌షా కోసం పనిచేస్తా!
- ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత ఇళ్లు, పాత స్నేహితులు ఎప్పుడైనా వెళ్లొచ్చు, ఎప్పుడైనా రావొచ్చని వ్యాఖ్యానించారు.
- హైదరాబాద్‌లోని అసెంబ్లీ బీజేఎల్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి పార్టీ నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమాలు, రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం.
- బీజేపీ తనకు ఇంటిలాంటిదని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత ఇళ్లు, పాత స్నేహితులు ఎప్పుడైనా వెళ్లొచ్చు, ఎప్పుడైనా రావొచ్చని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని మిగతా 2లో

## ఎల్‌పీజీ సంక్షోభంపై కేంద్రం అబద్దాలు చెబుతోంది

**ఎల్‌పీజీ సంక్షోభంపై రాజ్యసభలో రచ్చ**

- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖర్గే ధ్వజం
- ఇరాన్ వార్‌తో దేశంలో ఎల్‌పీజీ గ్యాస్ లభ్యంత గందరగోళంగా మారింది. సోమవారం పార్లమెంటులో ఈ సంక్షోభంపై దుమారం రేగింది.



న్యూఢిల్లీ: ఇరాన్ వార్‌తో దేశంలో ఎల్‌పీజీ గ్యాస్ లభ్యంత గందరగోళంగా మారింది. సోమవారం పార్లమెంటులో ఈ సంక్షోభంపై దుమారం రేగింది. ఒకవైపు ఎల్‌పీజీ కొరతలేదని ప్రభుత్వం మిగతా 2లో

## దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాం**

- వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.
- గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో న్నాయని వెల్లడించింది.
- అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది.



వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మిగతా 2లో

## ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలో నాకు బాగా తెలుసు.



- తెలంగాణ రాజకీయాల్లో తనదైన శైలిలో వార్తల్లో నిలిచే మల్లారెడ్డి మరోసారి హాట్ టాపిక్‌గా మారారు.
- ఆయన బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారంటూ జరుగుతున్న ప్రచారానికి మల్లారెడ్డి నేడు అసెంబ్లీ వద్ద క్లారిటీ ఇచ్చారు.

తెలంగాణ రాజకీయాల్లో తనదైన శైలిలో వార్తల్లో నిలిచే మల్లారెడ్డి మరోసారి మిగతా 2లో

## పేదల ఇళ్ల కూల్చివేతపై అసెంబ్లీలో చర్చించాలి



- అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, ప్రస్తుతం బీజేపీ యే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2లో

## ఆదివారం కూడా సభ పెట్టండి.. చర్చకు మేం రెడీ

- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణపై అసంతృప్తి
- తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై బీఆర్‌ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీష్ రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన చిట్‌చాట్ చేస్తూ.. ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు తగిన సమయం ఇవ్వకుండా ప్రభుత్వం పారిపోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు.
- ఈ నెల 30వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఇందులో మూడు పండుగలు, రెండు ఆదివారాలు ఉన్నాయని హరీష్ రావు గుర్తు చేశారు.
- "ఐదు రోజులు సెలవులకే పోతే, సభ ఐదారు రోజులు కూడా నడవని పరిస్థితి ఉంది. అందుకే ఈ నెల 31 వరకు అసెంబ్లీని పొడిగించాలని డిమాండ్ చేశాం.

**సెలవులకే సరిపోతుంది.. సభ ఎప్పుడు నడుస్తుంది?**

**19 అంశాలపై చర్చ జరగాల్సిందే!**

"ఐదు రోజులు సెలవులకే పోతే, సభ ఐదారు రోజులు కూడా నడవని పరిస్థితి ఉంది. అందుకే ఈ నెల 31 వరకు అసెంబ్లీని పొడిగించాలని డిమాండ్ చేశాం. అవసరమైతే ఆదివారం కూడా సభ పెట్టండి.. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు" అని స్పష్టం చేశారు.



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీష్ రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మిగతా 2లో

## సినీ నటులు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలి!



- కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- సినీ పరిశ్రమలో డ్రగ్స్ సమస్య పెరుగుతోందని, దీనిని నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.
- సినీ నటులు తప్పనిసరిగా డ్రగ్స్ టెస్ట్ చేయించుకున్న తర్వాతే వారి సినిమాలను విడుదల చేయాలని సూచించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సినీ పరిశ్రమలో డ్రగ్స్ సమస్య పెరుగుతోందని, మిగతా 2లో

## ఇరాన్ అబద్ధపు ప్రచారానికి AIని వాడుతోంది

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు.ఇరాన్ సైన్యం క్షేత్రస్థాయిలో దెబ్బతింటున్నప్పటికీ, తప్పుడు సమాచారాన్ని సృష్టించడంలో మాత్రం ఆరితేరిందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా సముద్రంలో అమెరికా నౌకలపై దాడులు చేస్తున్నట్లు చూపిస్తున్న "కామికేజ్ బోట్లు" అసలు ఉనికిలోనే లేవని, అవన్నీ కేవలం ప్రపంచాన్ని నమ్మించడానికి సృష్టించిన భ్రమలని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అమెరికాకు చెందిన విమానాలు, నౌకలు ధ్వంసమయ్యాయని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని అమెరికా రక్షణ వ్యవస్థలు సురక్షితంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక యుద్ధనౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్' సముద్రంలో మంటల్లో చిక్కుకున్నట్లు వస్తున్న దృశ్యాలు కేవలం ai సృష్టించిన "ఫేక్ న్యూస్" అని ట్రంప్ మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలపై 'దేశద్రోహం' కింద చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ చైర్మన్ బ్రెండన్ కార్ ఇప్పటికే కొన్ని మీడియా సంస్థల లైసెన్స్‌లను సమీక్షించే పనిలో ఉన్నారని ఆయన వెల్లడించారు. ప్రజల సొమ్ముతో నడిచే ఎయిర్ వేవ్స్‌ను వాడుకుంటూ దేశానికి వ్యతిరేకంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలకు గట్టి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## పిల్లలను చంపే నేరస్థుడ్ని లేపేస్తాం: ఇరాన్

బెంజిమిన్ నెతన్యాహు బ్రతికే ఉంటే ఎట్టిపరిస్థితుల్లో ఆయనను చంపి తీరుతామని హెచ్చరించింది.పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ప్రస్తుతం నెతన్యాహు క్షేమంగా ఉన్నారా లేరా అనుమానాలు తీవ్రతరమవుతున్నాయి. ఇటీవలే ఆయన ప్రసంగంతో ఒక వీడియో వచ్చినా అది ఏఐ జనరేటెడ్ వీడియో అంటూ పలువురు కొట్టిపడేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది.ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ ప్రకటనలో " పిల్లలను చంపిన నేరస్థుడు బతికి ఉన్నాడో లేరో తెలియదు ఒక వేళ బతికి ఉంటే మేము పూర్తి శక్తితో అతనిని వెంటాడి చంపేస్తాము" అని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ తెలిపారు. అయితే అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభంలో ఇరాన్‌లోని ఓ బాలికల పాఠశాలపై దాడి చేశాయి. ఈ దుర్ఘటనలో దాదాపు 180 కిపైగా అభం శుభం తెలియని పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కాగా ఈ దాడి అనుకోకుండా జరిగిందని అమెరికా చెబుతుండగా తెలిసే చేశారని ఇరాన్ అంటుంది. ఈ నేపథ్యంలోనే నెతన్యాహుని పిల్లలను చంపే నేరస్థుడు అని ఇరాన్ పిలుస్తున్నట్లు తెలుస్తోంది.అయితే ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతుల్లా ఖమేనీని అంతం చేసిన ఇజ్రాయెల్ తదుపరి ఆ బాధ్యతలు స్వీకరించిన మోజ్తాబా ఖమేనీపైన దాడి చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల అధినేతలను లేపేస్తాం అని పరస్పరం హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా ఇప్పటి వరకూ ఈ యుద్ధంలో దాదాపు రెండువేలకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

## "బీజేపీ నా ఇల్లు. పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్‌లా ఎప్పుడైనా రావొచ్చు, వెళ్లొచ్చు"

అసెంబ్లీ బీజేఎల్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి పార్టీ నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమాలు, రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం.ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ, బీజేపీ తనకు ఇంటిలాంటిదని పేర్కొన్నారు. "బీజేపీ నా ఇల్లు. పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్‌లా ఎప్పుడైనా రావొచ్చు, వెళ్లొచ్చు" అంటూ వ్యాఖ్యానించారు. పార్టీతో తన అనుబంధం కొనసాగుతుందని కూడా స్పష్టం చేశారు.అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, అలాగే యోగి ఆదిత్యనాథ్ కోసం తాను పని చేస్తానని రాజాసింగ్ తెలిపారు. దేశ అభివృద్ధి కోసం వారు చేస్తున్న కార్యక్రమాలకు మద్దతు ఇస్తానని చెప్పారు.బీజేపీ విధానాలు, సిద్ధాంతాల పట్ల తనకు గౌరవం ఉందని కూడా రాజాసింగ్ పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ఎమ్మెల్యేల మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది.రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆయన మాటలపై రాజకీయ వర్గాల్లో వివిధ రకాల వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలో నాకు బాగా తెలుసు.

హాట్ టాపిక్‌గా మారారు. ఆయన బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారంటూ జరుగుతున్న ప్రచారానికి మల్లారెడ్డి నేడు అసెంబ్లీ వద్ద క్లారిటీ ఇచ్చారు."నా వయసు ప్రస్తుతం 73 ఏళ్లు. ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలో నాకు బాగా తెలుసు. మునిగిపోయే పడవలో ఎవరైనా ఎక్కుతారా? కాంగ్రెస్ పార్టీ ఒక మునిగిపోయే నావ లాంటిది. సీఎం రేవంత్ రెడ్డి 11 ఏళ్లు కాదు, 50 ఏళ్లు సీఎంగా ఉంటామన్నా ఆ పార్టీ మునిగిపోయే పడవే" అంటూ ఆ పార్టీలో చేరికను కొట్టిపారేశారు. ఇటీవల తన పెళ్లి రోజు వేడుకలకు ఆహ్వానించేందుకే రేవంత్ రెడ్డిని కలిశానని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు, మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆమె ప్రధాని మోదీ నాయకత్వాన్ని, కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలను ప్రశంసించడంతో పాటు, హైదరాబాద్ పేరును 'భాగ్యనగర్'గా మార్చాలన్న బీజేపీ డిమాండ్‌ను సమర్థించారు. ఈ క్రమంలో మల్లారెడ్డి కుటుంబం కాంగ్రెస్ వైపు కాకుండా బీజేపీ వైపు చూస్తోందా? అనే కొత్త చర్చ మొదలైంది. గతంలో ఆమె బీజేపీ అగ్రనేత బండి సంజయ్‌ను కలవడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది.

## సినీ నటులు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలి!



దీనిని నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.సినీ నటులు తప్పనిసరిగా డ్రగ్స్ టెస్ట్ చేయించుకున్న తర్వాతే వారి సినిమాలను విడుదల చేయాలని సూచించారు.జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ మూలాలు సినీ ఇండస్ట్రీలోనే ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. అందుకే సినీ నటులు డ్రగ్స్ పరీక్ష చేయించుకోవడం తప్పనిసరి చేయాలని అన్నారు. ఒకవేళ ఎవరు డ్రగ్స్ టెస్ట్‌కు నిరాకరిస్తే వారి సినిమాల విడుదలను నిలిపివేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలా చేస్తే డ్రగ్స్ వినియోగంపై నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు.ఇక ప్రజాప్రతినిధుల విషయంలో కూడా కఠిన నిబంధనలు ఉండాలని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు సహా ప్రజాప్రతినిధులు ప్రతి 90 రోజులకు ఒకసారి తప్పనిసరిగా డ్రగ్స్ పరీక్ష చేయించుకోవాలని ఆయన సూచించారు. టెస్ట్ చేయించుకోవడానికి ఎవరు నిరాకరిస్తే వారికి చట్టసభల్లోకి అనుమతి ఇవ్వకూడదని అన్నారు.ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. సమాజంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అనిరుధ్ రెడ్డి అన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌పై జరిగిన దాడి, అందులో ఆయనతో పాటు ఏపీకి చెందిన ఓ ఎంపీకి కూడా డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్‌గా తేలడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నేడు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే మహమ్మారి మూలాలు ఎక్కువగా సినిమా పరిశ్రమలోనే కనిపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అందుకే సినిమాల విడుదలకు ముందే నటీనటులందరికీ డ్రగ్స్ టెస్టులు నిర్వహించాలని, అందులో క్లీన్‌గా ఉంటేనే వారి సినిమాలను థియేటర్లలోకి అనుమతించాలని సంచలన ప్రతిపాదన చేశారు. కేవలం సినీ రంగమే కాదు, ప్రజాప్రతినిధులు కూడా సమాజానికి ఆదర్శంగా ఉండాలని... ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ తప్పనిసరిగా డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవడానికి నిరాకరించే ఏ ప్రజాప్రతినిధినైనా సరే అసెంబ్లీలోకి అడుగుపెట్టనివ్వకూడదని అన్నారు.

## పేదల ఇళ్ల కూల్చివేతపై అసెంబ్లీలో చర్చించాలి



అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, ప్రస్తుతం బీజేపీ యే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఇవాళ ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు.అసెంబ్లీలో రైతుల సమస్యలు, రైతు భరోసా ఎగ్గొట్టిన అంశం, ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఏలేటి వెల్లడించారు. గుజరాత్ లో సబర్మతి నది అభివృద్ధికి ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తే.. తెలంగాణలో మూసీ పునరుద్ధరణ పేరుతో పేదల ఇళ్లను అక్రమంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పిందని, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. శాసనసభలో రేవంత్ సర్కారుపై పోరాటంలో బీఆర్ఎస్ వెనుకబడిందని, బీజేపీయే ప్రజల పక్షాన నిలబడుతుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని

ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు."ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా నిలబడదాం" అని రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. "మనం సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే అన్ని మతాల వారు ఐక్యంగా ఉండాలి. కొందరు మన మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.తమ ప్రభుత్వం ముస్లిం సమాజానికి ఇచ్చిన పదవులను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మహ్మద్ అజారుద్దీన్‌కు కేబినెట్ మంత్రి పదవి, సీనియర్ నేత మహ్మద్ అలీ షబ్బీర్‌కు ప్రభుత్వ సలహాదారు పదవితో పాటు, ఎనిమిది మంది మైనారిటీ నేతలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చామని తెలిపారు. క్రీడాకారులైన మహ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్ల బహుమతి అందించామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి విద్యా, ఉద్యోగావకాశాలకు బాటలు వేశారని గుర్తుచేశారుఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ నేతలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.తెలంగాణ గడ్డపై గంగా--జమునా తెహజీబ్ వర్ధిల్లుతోందని, అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఉండటమే రాష్ట్ర అభివృద్ధికి అసలైన ఇంధనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో మతపరమైన విభజనలకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మత సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడ అశాంతి నెలకొన్నా, మన రాష్ట్రంలో మాత్రం మత సామరస్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మైనారిటీల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాజకీయంగా, పరిపాలనలో పెద్దపీట వేస్తున్నామని సీఎం చెప్పారు. ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడిన మహమ్మద్ అజహరుద్దీన్‌ను మైనారిటీ శాఖ మంత్రిగా నియమించుకున్నామని, అదనంగా 8 మంది మైనారిటీ నేతలకు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లుగా అవకాశం కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. దివంగత వైఎస్సార్ హయాంలో ముస్లిం మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నేత షబ్బీర్ అలీ సేవలను గుర్తిస్తూ ఆయనను ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా నియమించుకున్నామని తెలిపారు. ఆ 4 శాతం రిజర్వేషన్ల వల్లే వేలాది మంది ముస్లిం యువకులు డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని గుర్తు చేశారు. ప్రపంచ వేదికపై తెలంగాణ ఖ్యాతిని చాటిన క్రికెటర్ సిరాజ్, బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌లను డీఎస్పీలుగా నియమించడమే కాకుండా, వారికి భారీగా ఆర్థిక సాయం అందించి అండగా నిలిచామని పేర్కొన్నారు. రంజాన్ కేవలం పండుగ మాత్రమే కాదు.. అది క్రమశిక్షణ, ఆత్మశుద్ధి మానవతా విలువలను గుర్తు చేసే పవిత్ర మాసం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక నెల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ, తోటి వారికి సహాయం చేయడమే ఈ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని కొనియాడారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకంలో మైనారిటీలకు సింహభాగం దక్కేలా చూస్తున్నామని, తెలంగాణ అభివద్ధిలో మీరంతా భాగస్వాములు కావాలని, మీ దువా (ప్రార్థనలు) రాష్ట్రానికి రక్షణ కవచంలా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అజహరుద్దీన్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, రాజ్యసభ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, వేలాది మంది మైనారిటీ సోదరులు పాల్గొన్నారు. ఆయన చిట్‌చాట్ చేస్తూ.. ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు తగిన సమయం ఇవ్వకుండా ప్రభుత్వం పారిపోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు .ఈ నెల 30వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఇందులో మూడు పండుగలు, రెండు ఆదివారాలు ఉన్నాయని హరీష్ రావు గుర్తు చేశారు. తాను ముందుకొచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు.అంతకుముందు ఓనూరు గ్రామంలో పవన్ కల్యాణ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి కొళాయిని పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించారు. అలాగే స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అక్కడ ఉన్న చిన్నారులతో సరదాగా ముచ్చటించారు.ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మార్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు. కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం. పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం. కానీ, నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు.నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు.

# ఆదివారం కూడా సభ పెట్టండి.. చర్చకు మేం రెడీ

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ఇంత జరుగుతున్నా సీఎం రేవంత్ రెడ్డి మౌనంగా ఉంటున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు.తెలంగాణకు రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహంపై మేం అనేక సార్లు గళమెత్తామన్నారు. బ్యాక్ టేడ్ వేసి ఉత్తరాలు రిలీజ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇవాళ అసెంబ్లీ మీడియా హాల్ వద్ద మాట్లాడిన ఆయన.. గోదావరి జలాల్లో ఏపీ దోపిడీకి సిద్ధమవుతోందని తెలంగాణకు శాశ్వతంగా నష్టం చేసేలా సీడబ్ల్యూసీ చర్యలు ఉన్నాయన్నారు.జనవరి 30న జరిగిన సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మీటింగ్ మినిట్స్ పై ప్రభుత్వం స్పందించకుండా నిద్రపోతోందని ఆరోపించారు. రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీనే జరగలేదని ఈ మినిట్స్ లో చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి అండ చూసుకునే ఏపీ రెచ్చిపోతందనిరాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు అసెంబ్లీలో ప్రైవేటు బిల్లు పెడతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన విషయంలో సభను తప్పుదోవ పట్టించిన సీఎం రేవంత్ రెడ్డి పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తామని ప్రకటించారు.మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ లోన్ మంజూరు చేసిందని సీఎం సభలో చెప్పారని, కానీ తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి డీపీఆర్ రాలేదని, లోన్ మంజూరు చేయలేదని ఆ బ్యాంకు స్టేట్‌మెంట్ ఇచ్చిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇక డ్రగ్స్ కేసుతో కేటీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని, డ్రగ్స్ సంస్కృతికి బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు మీతో కలిసి వస్తారా.. అని ప్రశ్నించగా, తాము ఇవాళ అసెంబ్లీకి గులాబీ టీ-షర్టులు ధరించి వెళ్తున్నామని అన్నారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి సభకు వెళ్తున్నామని, దమ్ముంటే తాము పార్టీ మారలేదని చెబుతున్న వారంతా అక్కడి రావాలని హరీశ్ రావు అన్నారు.అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ (రాజామఘినవతీ ౹రాతిఖయిఃు ఖబమ్ఘితీ) నిష్పక్షపాతంగా వ్యవహరించాలని హరీశ్ రావు కోరారు. సభలో ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు తమకు తగిన సమయం ఇవ్వడం లేదని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని ఆరోపించారు. ఇప్పటి వరకు డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు.రైతు భరోసా ఇప్పటికే మూడు విడతలుగా బాకీ ఉందని తెలిపారు. బీఆర్ఎస్ (దీ=హా) ఒత్తిడి చేయడం వల్లే రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వ పెద్దల నుంచి అధికారిక ప్రకటనలు వస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై ఎట్టి పరిస్థితుల్లోనూ అసెంబ్లీలో ప్రైవేటు బిల్లు పెట్టి తీరుతామని హరీశ్ రావు స్పష్టం చేశారు.ఏటా బడ్జెట్‌లో రూ.20 వేల కోట్ల చొప్పున 5 ఏళ్లలో లక్ష కోట్లు బీసీల కోసం ఖర్చు చేస్తామని రేవంత్‌రెడ్డి చెప్పి మాట తప్పారని..బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల బీసీ వర్గాల ప్రజల అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని మాజీమంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసినట్లు, బీసీలకు ద్రోహం చేశాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, పటాన్‌చెరు మండల ఇన్‌చార్జి, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో క్యాసారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హరీశ్‌రావు సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు హామీ ఇచ్చిన రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని ఆరోపించారు. బీసీ సంక్షేమం మాటల్లోనే తప్ప పనుల్లో కనిపించడం లేదని.. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోస పోయారని.. వారంతా ఇప్పుడు తిరగబడే కాలం వచ్చిందని హెచ్చరి ంచారు. అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫ ల్యాలను ఎండగడుతానని చెప్పారు.ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసినట్లే, బీసీలకు ద్రోహం చేశాడని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన బీసీ డిక్లరేషన్‌కు అతిగతి లేకుండా పోయిందన్నారు.

# ఎల్‌పీజీ సంక్షోభంపై కేంద్రం అబద్ధాలు చెబుతోంది

చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి ఆందోళనగా కరంగా ఉందని కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. దీంతో ప్రతిపక్ష నాయకుడు (ఎల్‌ఓపి) మల్లికార్జున్ ఖర్గే, జె.పి. నడ్డా మధ్య వాగ్వాదంచోటు చేసుకుంది. జీరో అవర్ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, గల్ఫ్ యుద్ధం మరియు హోర్ముజ్ జలసంధి దిగ్బంధనం వల్ల ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఎల్‌పిజి సరఫరాపై ఆందోళనలు చెలరేగుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ కేంద్రంపై మండిపడింది. రాజ్యసభలో ఎల్‌పిజి సంక్షోభ అంశాన్ని లేవనెత్తిన మల్లికార్జున్ ఖర్గే సిలిండర్ల ప్యానిక్ బుకింగ్‌పై ఖర్గే విమర్శలు గుప్పించారు. ఎల్‌పిజి సమస్య మధ్యతరగతి, రెస్టారెంట్లు, హాస్టళ్లు , వాణిజ్య వినియోగ దారులను ప్రభావితం చేస్తోంది. ప్రస్తుత పరిస్థితిలో, ఎల్‌పిజి లభ్యత, ధర స్థిరత్వం తీవ్రమైన సమస్యలుగా మారాయనే విషయాన్ని కేంద్రం గుర్తించాలన్నారు. కేంద్ర పెట్రోలియం మంత్రి ఎల్‌పిజి కొరత లేదని లోక్‌సభలో ప్రకటించిన వైనాన్నిఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చెబుతున్న వాదనలు తప్పు అని వాస్తవాలు రుజువు చేస్తున్నామని మండిపడ్డారు.హోర్ముజ్ జలసంధి దిగ్బంధనంతో తలెత్తిన ఇంధన సంక్షోభాన్ని ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేదని ఖర్గే ఆరోపించడంతో జీరో అవర్ సమయంలో ఘర్షణ చెలరేగింది.దేశవ్యాప్తంగా ఎల్‌పిజి సిలిండర్ల తీవ్ర కొరతకు ప్రభుత్వమే కారణమని ఖర్గే అన్నారు. మధ్యతరగతి , పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. రెస్టారెంట్లు, హాస్టళ్లు కమ్యూనిటీ కిచెన్‌లను మూసివేయాల్సి వచ్చిందని, ఎల్‌పిజి సిలిండర్లను అధిక ధరలకు అమ్ముతున్నారని ఆయన పేర్కొన్నారు.దేశంలో 60 శాతం ఎల్‌పిజి దిగుమతి అవుతుందని, ఇందులో 90 శాతం సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా జరుగుతుంద న్నారు. ప్రపంచ చమురు సంక్షోభానికి దారితీసే కీలకమైన సముద్ర మార్గం ఇది అని అన్నారు. ఎల్‌పిజి సరఫరాపై కేంద్రం ముందస్తు ప్రణాళిక వేసుకుని ఉంటే, ఈపరిస్థితి తలెత్తేది కాదన్నారు. ఖర్గే ఎరువుల సరఫరా కొరతను కూడా ఎత్తిచూపారు.అలాగే సిలిండర్ కోసం వెయిటింగ్ సమయాన్ని కూడా 21 - 25 రోజులకు పెంచారు, ఇది, బ్లాక్ మార్కెటింగ్‌కు దారితీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం ప్రభుత్వ పేలవమైన ప్రణాళిక నిదర్శనమని, ఇది విదేశాంగ విధానంపై కూడా ప్రశ్నలను లేవనెత్తుతుదని ఖర్గే మండిపడ్డారు. ప్రణాళిక లేకపోవడం పై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెట్రోలియం మంత్రి హార్దీప్ సింగ్ పూరి దేశంలో ఎల్‌పిజి సరఫరాపై తప్పుడు సమాచారం ఇస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు.ఖర్గే విమర్శలతో సభలో వేడి రాజుకుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, నడ్డా కూడా స్పందించారు.

# దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు

గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో న్నాయని వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది.పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హర్మూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నేడు సాయంత్రం 5 గంటలకు ఈ క్యారియర్ భారత్ చేరుకునే అవకాశం ఉందని తెలిపింది.పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 611 మందితో కూడిన 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.పశ్చిమ బెంగాల్‌లో చొరబాటుదార్లను కాపాడేందుకే తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మండిపడ్డారు. చొరబాటుదార్ల కారణంగా రాష్ట్రంలో చాలాప్రాంతాల్లో జనాభా సమతూకంలో విపరీతమైన మార్పులు వచ్చాయని ఆందోళన వ్యక్తంచేశారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగానే బెంగాలీ హిందువులను మైనార్టీ లుగా మార్చేసిందని దుయ్యబట్టారు. ఎన్నికల్లో లబ్ధి కోసం చొరబాట్లను ప్రోత్సహించిందని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ శనివారం పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు.రూ.18,680 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. రెండు రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఓడరేవుల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కోల్‌కతాలో బహిరంగ సభకు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ నిర్వహించిన పరివర్తన్ యాత్ర ముగింపు సందర్భంగా ఈ సభ నిర్వహించారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మమతా బెనర్జీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన సంస్థలపై దాడి చేసిందని ఆరోపించారు. ఈ అరాచక ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని అన్నారు.రాజకీయ మార్పు తీసుకురావాలని ప్రజలకు సూచించారు బెంగాల్ ఆత్మను కాపాడేందుకు, కట్ మనీ సంస్కృతిని అంతం చేసేందుకు, భయం నుంచి విముక్తి కోసం ఈ ఎన్నికలు జరగబోతున్నాయని స్పష్టంచేశారు. రాష్ట్ర భవిష్యత్తు విషయంలో ఈ ఎన్నికలు నిర్ణయాత్మక పోరాటమని అభివర్ణించారు. బెంగాల్‌లో జంగిల్ రాజ్ అంతం కాక తప్పదన్నారు. ఎస్ఐఆర్‌తో ఓటర్ల జాబితా నుంచి చొరబాటుదార్ల పేర్లుతొలగిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. మృతి చెందినవారి పేర్లు కూడా తొలగించకూడదా? అని నిలదీశారు. తృణమూల్ కాంగ్రెస్ గూండాలు ఇన్నాళ్లూ ప్రజలను భయపెట్టారని, ఇక ఆ గూండాలే భయపడే రోజులు వచ్చాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం

విజన్ 2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరుకుందని తెలిపారు. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్‌ను అనుసరిస్తున్నామని అన్నారు. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుకుంటుందని అంచనాలు ఉన్నట్లు తెలిపారు.ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని గవర్నర్ తెలిపారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. జీహెచ్ఎంసీని ఇటీవల మూడు కార్పొరేషన్లుగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించినట్లు తెలిపారు. బయో ఆసియా సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.1,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు.ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ గమ్యస్థానంగా కొనసాగుతోందని అన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. ఈ రంగంలో 9.39 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయని అన్నారు. గత సంవత్సరం వర్షాకాలంలో రూ.8,744 కోట్లు రైతు భరోసా కింద ఇచ్చామని వెల్లడించారు. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కొత్తగా తమ ప్రభుత్వం 15.12 లక్షల రేషన్ కార్డులు ఇచ్చిందని, 3.38 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయని అన్నారు. స్వయం సహాయక బృందాలకు లక్ష కోట్ల రూపాయల రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈగల్ ప్రత్యేక సంస్థ ద్వారా డ్రగ్ సమస్యలను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నియామక బోర్డులను సంస్కరించినట్లు తెలిపారు. 67,763 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని గవర్నర్ తెలిపారు.తెలంగాణ శాసనసభ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అసెంబ్లీ ఆవరణలో వైభవంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, రాష్ట్ర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకుముందు, అసెంబ్లీ ఆవరణలోని మహాత్మా గాంధ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర నేతలు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఇది రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.పణంగా పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. అస్సాంలోని సిల్చార్ వేదికగా శనివారం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.భారతదేశం సాధిస్తున్న వేగవంతమైన వృద్ధిని జీర్ణించుకోలేకపోతున్న కొన్ని అంతర్జాతీయ శక్తుల చేతుల్లో కాంగ్రెస్ పార్టీ ఒక కీలుబొమ్మగా మారుతోందని ప్రధాని ఆరోపించారు. 'ప్రస్తుతం ప్రపంచమంతటా యుద్ధ వాతావరణం నెలకొంది. ఇటువంటి క్లిష్ట సమయంలో దేశ ప్రజలపై ఆ ప్రభావం పడకుండా తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది.

# జనహిత సేవా సమితి చలివేంద్రం ప్రారంభం

ప్రజల దాహార్తిని తీరుస్తున్న జనహిత సేవలు అభినందనీయం.


ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్:దావ స్వాతి-రమేష్.





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ గారు హాజరై రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ గారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అలాగే జనహిత సేవా సమితి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని జనహిత సేవా సమితి సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి చలివేంద్రం ఏర్పాటు తో ప్రారంభించబడి ఈ రోజుతో పదవ సంవత్సరం చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని ప్రతి రోజు దాతల సహకారంతో మినరల్ వాటర్ మరియు కొన్ని రోజులు మజ్జిగ తో ఎండల నుండి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలు మరియు జనహిత సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, పలువురు కౌన్సిలర్లు,నాయకులు, జనహిత సభ్యులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జాబితాలో ఏబి న్యూస్ చానల్




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** అక్రిడిటేషన్ కు అర్హత ఉన్న చానళ్ల జాబితాను ఎట్టకేలకు ప్రభుత్వం విడుదల చేసింది. అందులో ఏబి న్యూస్ చానల్ కు చోటు దక్కింది. కేబుల్ చానల్స్ కు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించడంపై స్పష్టత లేకపోవడంతో ఆయా సంస్థల నుండి ఆందోళన వ్యక్తమైంది. పలు మార్లు సంస్థల యాజమాన్యాలు, జర్నలిస్టులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు ఐ అండ్ పి ఆర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతే కాకుండా సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ ను కలిసి వినతపత్రం అందజేశారు. స్పందించిన అధికారులు చానల్స్ ను గుర్తించి ఐ అండ్ పి ఆర్ వెబ్ సైట్ లో ఉంచారు. దీంతో .ఏబి న్యూస్ చానల్స్ కు గత 10 సంవత్సరాలుగా ఉన్న అక్రిడిటేషన్ కార్డులు ఈ సారి కూడా దక్కనున్నాయి. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయశీ పట్ల కేబుల్ చానల్స్ యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేశాయి. కేబుల్ చానల్స్ పట్ల సానుకూల నిర్ణయం తీసుకున్న మంత్రికి, కమిషనర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగనవాడి టీచర్స్ డ హెల్పర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాల అనగా తేదీ 16,3,26 న జ.X౦.ఖ యూనియన్ ఆధ్వర్యం లోచలో హైదరాబాద్ ధర్నాకు వెళు _ుండగా మాదారం పోలీస్ వారు అరెస్టు చేసి నారు




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** దాగం రాజారాం సిఐటియు మంచిర్యాల్ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడి ఉద్యోగులకు హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు దాటిన హామీలు మాత్రం అమలు చేయట్లేదు. అంతే కాకుండా ఐసిడిఎస్ను నిర్వీర్యం చేయడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్ . ఈ పి ని తెచ్చింది రాష్ట్ర ప్రభుత్వం ఎన్ . ఈపీని అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి ఫిక్స్ వేతనం, రిటర్మెంట్ బెనిఫిట్స్, ఐ సి డి ఎస్ కు బడ్జెట్ను పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలన్నారు. ఇతర సమస్యల పై చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న తాండూరు మండల అంగన్వాడీ సీనియర్ నాయకురాలు మోర్ల లక్ష్మి, ఆత్రం జమున, కడెం సీతాబాయి లను అరెస్టు చేయడం అన్యాయం అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరు

# అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** పీజేఆర్ నగర్ సమాఖ్య లీడర్స్ బృందం సమావేశమై ఉమెన్స్ డే కేక్ కట్ చేసి సెలెబ్రేషన్స్ చేసుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై మహిళా సోదరిమనులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో్రా.వా సురేష్, జ.వా ముస్తఫా, జ.వా సుజాత, సౌందర్య, మంజుల, సురేఖ, అనిత, ఫర్జనా తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగరం నలుమూలలా ఒకటే రాగం... గ్యాస్ లేదట...రేటు మాత్రం రెట్టింపట...!!




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ నుండి ఉప్పల్ వరకు... మెహదీపట్నం నుండి ఎల్బీ నగర్ వరకు... ఎక్కడ చూసినా హోటల్ యజమానుల దోపిడీ పర్వం కొనసాగుతోంది గ్యాస్ సిలిండర్ల కొరతను ఒక "బ్రహ్మాస్త్రం" లా వాడుతూ సామాన్యుడిని నిలువునా దోచుకుంటున్నారు...!! ఏమండీ... ధర పెంచారు...?? అని అడిగితే చాలు, "గ్యాస్ దొరకడం లేదండి, బ్లాక్ లో కొంటున్నాం" అనే ఒకే రకమైన సమాధానం వినిపిస్తోంది, మీ సమస్య మా మీద ఎందుకు రుద్దుతున్నారు...?? టిఫిన్ సెంటర్ల నుండి చైనీస్ బండీల వరకు: చిన్న ఇడ్లీ ప్లేటు కూడా సామాన్యుడికి భారమైపోతోంది, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో అడ్డగోలుగా పెంచిన రేట్లు చూస్తుంటే, ఇది వ్యాపారమా లేక కబ్జానా అనిపిస్తోంది...!! ఒక హోటల్ వాడు రేటు పెంచితే, చుట్టుపక్కల ఉన్న వారందరూ అదే బాటలో నడుస్తున్నారు. ఇది గ్యాస్ సమస్య కాదు... కచ్చితంగా ఇది "సిండికేట్ దోపిడీ". "గ్యాస్ దొరకకపోతే అది ప్రభుత్వానికో, సరఫరాదారులుకో చెప్పుకోవాలి... అంతేకానీ, ఆ నెపాన్ని సామాన్యుడి ఆకలిపై రుద్ది సొమ్ము చేసుకోవడం నీచం...!! నగర ప్రజలారా.. ఆలోచించండి...మనం మౌనంగా భరిస్తున్నాం కాబట్టే, వాళు ౄ గ్యాస్ పేరు చెప్పి ప్రతి నెలా కొత్త రేట్లు నిర్ణయిస్తున్నారు, అధికారులు నిద్రపోతున్నారా...?? లేక ఈ దోపిడీ మీకు కనిపించడం లేదా...?? హైదరాబాద్బిహోటళ్లబిదోపిడీ సామాన్యుడిబిఆవేదన హైదరాబాద్బిహోటళ్లబిదోపిడీ సామాన్యుడిబిఆకలిబివ్యాపారం

# తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామ్యూల్ ఇంటి పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టే ప్రసన్న కుమార్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామ్యూల్ ఇంటిపైన బిజెపి గుండాలు కోడిగుడ్లు టమాటా తో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బాలానగర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం, బిజెపి నాయకులు హిందువుల రక్షణ ముసుగులో సాటి హిందువులనే లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారని అన్నారు. దాడి చేసిన బిజెపి గుండాలపై వెంటనే ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు.

# "ఉగాది,రంజాన్ పండుగలకు టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం"

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగ సెలవులకు ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 17, 18 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేసింది. అలాగే, ఈ నెల 23వ తేదీ తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. ప్రధాన పండుగులు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.5 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. ఈ ఉగాది, రంజాన్ పండుగ సెలవులకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.5 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 17, 18 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 23 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉగాది, రంజాన్ పండుగ రోజుల్లో నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం రాష్ట్రంలో యథావిధిగా అమల్లో ఉంటుంది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను ఋఋఋ.ర్ఱ్‌ుఙ్ఠ్చుఐ.ఱఅ వెబ్ సైట్ లో బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. ఉగాది, రంజాన్ పండుగల ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని సూచించింది.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి : బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

అభివృద్ధి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి...



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** జీహెచ్ఎంసీ పునర్విభజన అనంతరం ఏర్పడిన సర్కిళ్లు, వార్డుల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఈరోజు పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ... జీహెచ్ఎంసీ పునర్విభజన తర్వాత ఏర్పడిన నూతన వార్డుల్లో ప్రజల అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, స్థానిక ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని వార్డులలో సమగ్ర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను అందించాలన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, స్మశాన వాటికలు, పార్కులు, నాలాలు, వీధిదీపాలు తదితర సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే వివిధ కాలనీలు, బస్తీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళిక బద్ధంగా వ్యయప్రణాళికలు రూపొందించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్.ఈ. శ్రీకాంతి, ఈఈ భద్రు, డీఈలు పాపమ్మ, అనురాగ్, విరాట్ రాజ్‌కుమార్, వసంత, బాలమురళీ, ఏఈలు సురేందర్ నాయక్, కళ్యాణ్, ప్రవీణ్ కుమార్, రవీందర్, కీర్తిరెడ్డి, సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేసిన

- ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి. జమ్మి చెడు కార్తీక్






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** గద్వాల జిల్లా కార్యాలయం ముందు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రూపొందించి అమల్లోకి తేనున్న నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని, రాష్ట్రంలో అమలు జరపలేమంటూ అసెంబ్లీ ద్వారా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్ ను 2019-20 మధ్యకాలంలో పార్లమెంట్ చేత ఆమోదింపజేసుకొని 2025 నవంబర్ 1న నోటిఫై చేసింది. నోట్ ఫై చేసిన కోడ్స్ ను 2026 ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేస్తామని ప్రకటించింది అని తెలిపారు. ఈ పరిస్థితుల్లో దేశ కార్మిక వర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రకార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైన వారి మౌలిక హక్కుల హననానికి దోహదంచేసే లేబర్ కోడ్ను పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు మార్చి 16 నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోర్సును అమలు చేయలేమని తీర్మానం చేసి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని ×ఖీఖ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న కార్మిక చట్టాలలో 29 రకాల కార్మిక చట్టాలను క్రోడీకరించి నాలుగువేల కోడ్స్ ను రూపొందించిన విషయం తమరుకు తెలియనిది కాదు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే గత చట్టాల్లో ఉన్న హరాకోర కార్మిక వర్గ ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుకున్న పోతాయి. కార్మికుల మౌలిక జీవనాధార హక్కులైన కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, ఎనిమిది గంటల పనిదినపు హక్కు సమ్మె చేసే హక్కు యూనియన్లను ఏర్పాటు చేసుకునే హక్కు యాజమాన్యంతో కానీ ప్రభుత్వంతో గాని నెగోషియేషన్ జరిపే హక్కులకు దూరమయ్యే ప్రమాదం తీవ్రంగా పొంచి ఉన్నది కోట్లాదిమంది కార్మికులు లేబర్ కోడ్స్ వలన కార్మికుల జాబితా నుండి తొలగించబడతారు. శాశ్వత ఉపాధ్యాయ వ్యవస్థ స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వ్యవస్థ నెలకొంటుంది. వలస కార్మికులను కాంట్రాక్ట్ కార్మికుల జాబితాలోకి చేర్చి వారి సంఖ్యను ఐదు నుంచి పదికి పెంచడం వలన వేలాది మంది కార్మికులకు ఎలాంటి భద్రత రక్షణ లేకుండా పోతుంది. కార్మికులకు వారి పని స్థలాల్లో తగిన రక్షణ భద్రత లేక అనేకమంది మృత్యువాత పడుతున్న విషయం మన రాజమండ్రి క్షతగాత్రులు అవుతున్న విషయం తమరు విధితమే. పాత చట్టాల్లో ప్రమాదకరమైన పరిశ్రమల్లో తనిఖీ వ్యవస్థ ద్వారా పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉంటూ వచ్చిన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటీవల హైదరాబాద్ మహా నగరాన్ని ఆనుకుని ఉన్న పారిశ్రామిక ప్రాంతమైన పటాన్చెరువు ఏరియాలో సిగాజీ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో డజన్ల సంఖ్యలో కార్మికులు మృత్యువాత పడ్డ విషయం తాజాగా మన ముందుంది ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న అరకురా పర్యవేక్షణకు ఉన్న తనిఖీ వ్యవస్థను ఎత్తివేశారు అని తెలిపారు. వేతనాల చెల్లింపు కనీస వేతనం అమలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న రాజ్యాంగ నిర్దేశపు ఆదేశాన్ని సుప్రీం కోర్టు తీర్పును బేఖాతార్ చేస్తున్న పరిస్థితుల్లో రూపొందించిన వేతన కోడ్ ఈ పరిస్థితులకు మరింత తోడ్పాటు అందిస్తుంది అందువలన కార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఈ లేబర్ కోర్సును కేంద్ర ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో వెనక తీసుకోవాలని ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని మీ ద్వారా భారత కార్మిక సంఘాల సమైక్య ( ×ఖీఖ)రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో... ్ౕరూ జిల్లా అధ్యక్షులు.బీరెల్లి దానయ్య, గంజిపేట కోళ్ల అంజి, బీరెల్లి నాగరాజు, మద్దిలేటి, ప్రభుదాసు, మదిలేటి, సత్యన్నా, సువార్తమ్మ ,భాస్కర్, సుధాకర్, పెద్దయ్య, గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ భగత్ సింగ్ పార్క్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** ఫతేనగర్ భగత్ సింగ్ పార్క్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ వేడుకలకు 800కి పైగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైనా ప్రతి మహిళకు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సొంత నిధులతో చీరలను బహుకరించడం జరిగింది మహిళల ఉత్సాహభరితమైన పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. సమాజ పురోగతిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, కుటుంబాన్ని సమర్థంగా నడిపిస్తూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మహిళల శక్తి దేశ అభివృద్ధికి పునాది అని చెప్పిన ఆయన, మహిళలు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఎంతో సహాయపడుతున్నాయని, ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. కార్యక్రమ నిర్వాహకుడు పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఫతేనగర్ ప్రాంతంలోని మహిళల అభివృద్ధి కోసం తాను ఎప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. మహిళలు సమాజంలో గొప్ప స్థానం సంపాదించాలి, వారికి అవసరమైన అవకాశాలు కల్పించేందుకు నాయకులు ముందుకు రావాలని ఆయన అన్నారు. మహిళల శక్తి సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి అని, మహిళలు శక్తివంతంగా ఎదిగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల కోసం ప్రత్యేకంగా వినోదాత్మక ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమం అంతటా మహిళల ఉత్సాహం, ఐక్యత ప్రత్యేకంగా కనిపించింది. చివరిగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఫతేనగర్ ప్రాంతంలో ఈ వేడుకలు మహిళలకు ప్రేరణగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోతాటి రాములు డేవిడ్ సురేంద్ర నాయుడు ఉమామతి గౌడ్ కృష్ణకుమారి ప్రియా ఇంకా అధిక సంఖ్యలో



మహిళలు పాల్గొన్నారు

# రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** నిరసనగా సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి ఎం.ఆర్.ఓ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో హామీలు ఇచ్చినా ఇప్పటివరకు వాటిలో ఏ ఒక్కదానిని సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా మిగిలి ఉన్న 999 రోజులు ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలక్షేపం చేస్తోందని,ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల పక్షాన బీజేపీ తలపెట్టిన ఈ పోరాటంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజల పద్మయ్య, కెపిహెచ్బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు కంటెస్టెడ్ కార్పొరేటర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరు గ్యారంటీలకు చట్ట బద్ధత కల్పించాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈరోజు నిర్వహించిన గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించకుండా గవర్నర్ నోటి వెంట అవాస్తవాలు చెప్పించడాన్ని నిరసిస్తూ సభ నుంచి వాక్‌ఔట్ చేసిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. అనంతరం ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ప్రభుత్వ తీరును నిరసిస్తూ అమర వీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డైలీ న్యూస్ పేపర్ హంస కలం
మంగళవారం 17 - 03 - 2026

# మనసు.. కవిత్వం



కట్టుబాట్లను వదిలేసినప్పుడు సంతోషంగా ఉన్నా, తర్వాత సమాజం నుంచి వచ్చే విమర్శల వల్ల దుఃఖమూ కలుగుతుంది. మనసు ఒక్కోసారి ఆకాశంలో విహరిస్తున్నట్టుగా, ఒక్కోసారి దుఃఖపడుతూ, ఒక్కోసారి నిస్తేజంగానూ, నిరుత్సాహంగానూ ఉంటుంది. మన మనసు ఎలా ఉంటే, ఆ భావం ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంటుంది. ఒక మనిషి చెడ్డవాడా, మంచివాడా అనే నిర్ణయం మనసును బట్టే ఉంటుంది. అందుకే, ఎందరో వాగ్గేయకారులు, గేయ రచయితలు ఎంతో అనుభవంతో, మనసును సంబోధిస్తూ రచనలు చేశారు. భారతీయ సంగీతంలో, వివిధ సాహిత్య రీతుల్లో మనసును సంబోధిస్తూ అనేక రచనలు చోటుచేసుకున్నాయి. మనసుకు ఒక రూపం అంటూ లేదు. కానీ, మన ఇంద్రియాలకు మాత్రం అధికారి మనస్సే. మనం ఏ పనిచేసినా, అది మనసుతో ముడిపడి ఉంటుంది. మనిషి పురోగతికి, తిరోగతికీ మనసే కారణం. అందుకే అది స్వేచ్ఛగా తిరగాలని, కట్టుబాట్లను వదిలేయాలని చూస్తుంది. మనసు, దాని స్వరూప స్వభావాలు, జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాల్లో మనసు తీరుతెన్నులు ఎలా ఉంటాయో అనుభవపూర్వక రచనల సాహిత్యాలను పరిశీలించి తెలుసుకుం దాం. భారతీయ సంగీతంలో మనసును సంబోధిస్తూ వెలువడిన వివిధ రీతులైన శాస్త్రీయ, భక్తి, లలిత, జానపద, చలనచిత్ర సంగీతాలు ఎలా ఉన్నాయో, ఆయా రచనల భావం, ఆ రచనల్లో గల సాహిత్య విలువలను ఒకసారి సింహావలోకనం చేద్దాం.

### మొదటగా శాస్త్రీయ సంగీతం...

సామవేద జనితమైన శాస్త్రీయ సంగీతం హిందుస్తా నీ, కర్ణాటక సంగీత బాణీలుగా ఉన్నది. వీటిలో కర్ణాటక సంగీతం, మన దక్షిణ భారతానికి చెందిన ది. ఈ సంగీత రీతిలో మనసు మీద రచనలు ఎక్కువగా తెలుగులో తర్వాత సంస్కృతం, హిందీ, తమి ళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషల్లో వచ్చాయి. 18వ శతాబ్దానికి చెందిన వాగ్గేయకారులైన త్యాగ య్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు కర్ణాటక సం గీతానికి త్రిమూర్తులు. వీరికృతులు, కీర్తనలు, రచనలు, నేటి శాస్త్రీయ సంగీతం అనేంతగా సంగీత ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. ఈ ముగ్గురిలో త్యాగరాజ స్వామి రచనలు అప్పటి సామాజిక పరిస్థితులకు దగ్గరగా ఉం డటం వల్ల విశేష ఆదరణ పొందాయి. త్యాగరాజు రామభక్తుడు. వూంఛవృత్తి చేస్తూ జీవనం గడిపేవాడు. ఐహిక సుఖములను వదిలి రాముని పరబ్రహ్మగా భావించి నాదోపాసన ద్వారా తరించాడు. ఆయన కృతులలో మనసును సంబోధిస్తూ, మనసుకు వివిధ విషయాల గురించి బోధిస్తూ సాగే రచనలుఎక్కువగా ఉన్నాయి. 'మనసా ఎటులోర్తునే, నా మనవిని చేకొనవే/ దినకరకుల భూషణుని' అంటూ మనసును చెడు స్నేహాలు చేయకుండా, తరింపజేసే మార్గం తెలుపమంటూ వేడుకుంటున్నట్టుగా సాగుతుందీ పాట. 'అలాగే, ఉండేది రాముడొకడు/ ఊరక చెడిపోకే మనసా/ ధర్మాత్ముడు, సర్వసముడు క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు/ జగము నిండి' అనే ఈ కీర్తనలో సగుణ రూపుడైన రాముడికి, నిర్గుణమైన పరబ్రహ్మ తత్వాన్ని ఆపాదించి మనసుకు బోధించడం కనపడుతుంది. ఈ కీర్తన 28వ మేళకర్త హరి కాంభోజి రాగంలో ఉన్నది. ఈ రచనలు శాస్త్రీయ సంగీతంలో మచ్చు తునకలు.

### భక్తి సంగీతంలో..

మన భారతీయ జీవనశైలిలో దేవునిపై భక్తి చాలా ఉంటుంది. అయితే, మనిషి ఏ మార్గంలో నడవాలన్నా దానికి మనసు సహకరించాల్సిందే. చిన్నప్పటి నుంచి రామభక్తుడైన త్యాగయ్య 'మనసు స్వాధీనమైన/ ఆ ఘనునికి/ మరి మంత్రతంత్రములేల?' అన్నాడు. అంటే, మనసు సహకారం మనిషికి ఎంత ప్రధానమైనదో దీని ద్వారా తెలుస్తున్నది.

### రామదాసు కీర్తనల్లో!

తెలుగునాట భజనల్లో తప్పకుండా వినవచ్చేవి రామదాసు కీర్తనలు. కంచర్ల గోపన్న తన భక్తి రచనల ద్వారా భక్త రామదాసుగా పేరుగాంచారు. అయితే రామదాసు తన మనసుకు, కేవలం రామునిపై భక్తి, వైరాగ్యాలనే కాకుండా, సామాజిక బాధ్యతను కూడా బోధించాడు. 'శ్రీరాముల దివ్య నామ స్మరణ చేయుచున్న చాలు ఘోరమైన తపములను / కోరనేటికే మనసా భాగవతుల పాదజలము/ పైన చల్లుకొన్న చాలు భగీరథికి పోయ్యేననే భ్రాంతి ఏటికే ' అంటూ ఒక చరణంలో, మరో చరణంలో సామాజిక బాధ్యతగా%ా% 'పరుల హింస చేయకున్న /పరమ ధర్మమంతె చాలు/ పరుల రక్షింతునని/పల్క నేటికే దొరకాని పరుల ధనముల దోచక ఉండితె చాలు గురుతుగాను గోపురము, కట్టనేటికే మనసా' అంటూ ఘోరమైన తపస్సులు చేయవలసిన అవసరం లేదని, మహాభక్తుల పాద జలము చాలు, గంగానది వద్దకు వెళ్లనవసరం లేదనీ చాలా చక్కగా చెప్పారు. అలాగే పరాయివాళ్ల ధనం మీద ఆశపడి వాటిని దోచి పేరు రావడానికి గుడి గోపురాలు కట్టించినా నిష్ఫలమని సామాజికపరంగా అందరికీ కనువిప్పు కలిగించే విధంగా కీర్తనలు చేశారు. మనసుకీ, మనిషికీ మార్గనిర్దేశనం చేయగల ఈ కీర్తన, సాహిత్యపరంగా రామదాసుచే కావించబడిన ఒక గొప్ప మానస సంబోధన.

### లలిత సంగీతం...

గ్రామ ఫోన్ రికార్డులు, రేడియోల ద్వారా జనంలోకి చేరిన సంగీత రీతి లలిత సంగీతం. శాస్త్రీయ సంగీతానికి భిన్నంగా నూతనంగా ఉండే ఈ లలితగీతాలు సంగీతం, ప్రకృతి, ప్రేమా, భక్తి వైరాగ్యం దాకా స్పృశించని అంశం లేదు. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది. లలిత సంగీత లక్షణాన్ని బాలాంతరపు రజనీకాంతరావు ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర రెండవ భాగంలో చెప్పారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరథి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బసవరాజు అప్పారావు, నండూరి వెం కట సుబ్బారావు, బాపిరాజు, బాలాంతపు రజనీకాంతరావు వంటి రచయితలు.. విశ్వనాథ, సాలూరి రాజేశ్వరరావు, చిత్తరంజన్ వంటి స్వరకర్తలు.. ఘంటసాల, బాలమురళికృష్ణ, బాల సరస్వతి, అనసూయ, సుశీల, శ్రీరంగం గోపాలరత్నం వంటి గాయక శిఖామణులు లలిత సంగీతానికి పరిపుష్టిని చేకూర్చారు. మల్లవరపు విశ్వేశ్వర రావు రచించిన ఒక మానస బోధగేయం%ా% 'మరపురాని కలలు కని, మరుదినమ్ము మేలుకొని నిరాశలే/ మిగులునని తెలుసుకొంటివా మనసా/ అలసి యుంటివా మనసా ప్రేమ నిన్న రోజుదని/ నేడు కరిగిపోయెననీ/ వేదనయే రేపటనీ తెల్ల మాయెనా! గుండెలు తల్లడిల్లెనా! మనసా! అలసటా యెనా మనసా!' అంటూ ప్రేమలో విఫలమైనప్పుడు మనసు పడే బాధను చక్కగా వివరిస్తుంది. ఒకరిపై ప్రేమ కలగాలన్నా లేదా ఏ విధమైన భావన కలగాలన్నా మనసుదే కీలకపాత్ర. కనుక ఈ గీతంలో ప్రేమ విఫలమైనప్పుడు కలిగే బాధను మనసే పడుతున్నట్టు భావించి కవి ఈ గీతాన్ని రాశారు. అలాగే కృష్ణశాస్త్రి కూడా 'ఒదిగిన మనసున, పొదిగిన భావం' అన్న లలితగీతానికి ఈమని శంకరశాస్త్రి సంగీతం సమకూర్చారు.


### జానపద సాహిత్యంలో

జానపద సంగీతం, సాహిత్యం పల్లె ప్రజల్లో అసువుగా పుట్టాయి. వీటికి సాధారణంగా రచయితలుండరు. ఉన్నా తెలియదు. పల్లెల్లో బుర్రకథలు, హరిదాసులు, యాచకుల వద్ద మనకు వినిపిస్తూ ఉంటాయి. ఇటువంటి వాటిలో ఎక్కువగా మనసుకు సంబంధించిన జ్ఞాన, వైరాగ్యాలను చూపే తత్వసాహిత్యం ఉంటుంది. 'ఇల్లు వాకిలి నాది ఇల్లాలు నాదనచు ఏల భ్రమసితివయ్య మనసా! కాలుని వలలోన/కానక చిక్కితివి కడతేరుటే త్రోవమనసా ఒంటరిగ యాగంటి దాసుని మదిలోన జంట బాయక వుండు మనసా' అంటూ సాగిన జానపద గేయం యాగంటి లక్ష్మప్ప రాసిన గేయంగా, 'ఆంధ్రుల కీర్తన వ్మాయ కళాసేవ' అని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గ్రంథంలో ఉన్నది. ఇటువంటి జానపద గేయాలు జ్ఞాన భాండాగారాలు. తర్వాతి తరాలవారి కోసం వీటిని భద్రపరచడం మన బాధ్యత.

### చలనచిత్ర సంగీతం..

మనసు గురించి పద్యాలతో ప్రారంభమై, నవరసాలను కురిపిస్తూ, అనేక రీతులను తనలోకి తీసుకుంటూ శాస్త్రీయ, లలిత, జానపద సంగీతాలకు దీటుగా చలనచిత్ర సంగీతం ఆవిర్భవించింది. సినీ గేయ రచయితల లో ఒకరైన ఆత్రేయకు మనసు కవి అని పేరు. మనసునే ప్రధాన కవితా వస్తువుగా తీసుకొని ఆయన ఎన్నో పాట లు రాశారు. వాటిలో మనసు స్వరూపాన్ని, స్వభావాన్నీ చక్కగా చూపిన ఈ పాట 'గుప్పెడు మనసు' లోనిది. 'మౌనమే నీ భాష ఓ మూగ మనసా తలపులు ఎన్నెన్నో కలలుగా కంటావు కల్లలు కాగానే కన్నీరు అవుతావు చీకటి గుహ నీవు చింతల చెలి నీవు నాటక రంగానివే మనసా/ ఎందుకు వలచేవో /ఎందుకు వగచేవో'.. ఎందుకు రగిలేవో మనసా' అని ఈ పాట సాగుతుంది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన ఈ పాట ప్రేక్షకుల మనసును దోచుకున్నది. నిజానికి, అనుకూల పరిస్థితుల్లో కంటే ప్రతికూల పరిస్థితుల్లోనే మనసు ఉనికిని గుర్తిస్తాం. ఇలా క్షణిక ఆనందాల వైపు తిరిగే మనసును, దాని స్వభావాన్ని ఎత్తి పొడుస్తూ, బతిమాలుతూ, ప్రేమ, ఆనందం, బాధ కలబోస్తూ, మనసు మీద రాసిన కవిత్వం, సాహితీ ప్రపంచంలో ఒక విశిష్ట స్థానం సంపాదించుకున్నది. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది.

# తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక




వాన వెలిశాక మట్టి వాసన, ఆరుద్ర పురుగుల సర్కస్ ఫీట్లు, పిచ్చుకల మట్టి స్నానాలు, వెన్నెల్లో ఆడిన ఆటలు, ఎండకాలం బావుల్లో ఈతలు ఈనాడేవి? మన చిన్నతనం మనకు చిన్నతనం కాదు. బాల్యం మళ్లీ రమ్మంటే వస్తుందా? 'అనుభూతులను పోగొట్టుకున్న గుండె ఎడారి. అనుభూతులను పదిలపరచుకున్న గుండె సతత హరితారణ్యం'. ఇటువంటి మధురమైన భావాల సుమమాల డాక్టర్ నలిమెల భాస్కర్ 'సుద్దముక్క'. ఈ పుస్తకంలో శ్రామిక జనజీవన చిత్రణం ఆర్ద్రంగా ఉంటుంది. శ్రామికుల రుణం తీర్చుకోవాలనిపించేలా చేస్తుంది. తమ బతుకులను బండలకేసి బాదుకుంటూ మన బట్టలను గట్టున ఆరేస్తారు రజకులు. మన బట్టలను పిండి వాళ్లు తోలు బొమ్మలవుతారు. వాళ్లుతికిన దుస్తులతో మనం మన లోపలి ముఖాన్నీ, మురికినీ చాటు చేసుకొని రోజూ నాగరికులమవుతాం. ఎవరి బట్టలను వారికి, తప్పిపోకుండా అందించే అమోఘమైన జ్ఞాపకశక్తి వారిది. 'సమాజ కల్మషాన్ని కడిగివేయడానికి/ కంకణధారులైన వ్యక్తులు సంస్కర్తలైనప్పుడు/ తరతరాలుగా మైలబట్టల్ని/ మల్లెపూలు ఉల్లిపొరలూ చేసేందుకు/ కటి బద్ధులైన వీళ్ళూ సంస్కర్తలే'. ఇలాంటివన్నీ ఒక ఎత్తు అయితే.. ఉపాధ్యాయుని గురించి, సుద్దముక్క గురించి రాసిన ఆరు కవితలు మరొకెత్తు. ఆ ఆరు కవితలలో ఉపాధ్యాయున్ని ప్రపంచాన అగ్రభాగాన నిలిపారు నలిమెల. అధ్యాపకునికి అక్షరాభిషేకం చేశారు. 'అతడు కాలుమోపడం తోటే అణువణువూ అక్షరమవుతుంది/ అతని మాటల రెక్కల మీద/ పిల్లలు అత్యంత సురక్షితంగా/ జ్ఞాన విహాయసంలో విహరించి వస్తారు' అని ఉపాధ్యాయుడి ఔన్నత్యాన్నీ, 'క్లాసులో ప్రవేశిస్తున్న ప్రతిసారీ/ అతని కుడిచేతికి ఆరో వేలు/ అదనంగా మొలుస్తుంది/ అది కచ్చితంగా జ్ఞానం ఘనీభవించిన తెల్లని సుద్దముక్కే' అని చాక్‌పీస్ ప్రాధాన్యాన్ని వెల్లడిస్తారు. సుద్దముక్క సూర్యగోళం నుంచి కోసుకొచ్చిన రశ్మి శకలం. చందమామ నుంచి తీసుకొచ్చిన వెన్నెలగడ్డ అన్నప్పుడు భాస్కర్ కవిత్వం తారస్థాయికి చేరుతుంది. సౌందర్యోపేతం అవుతుంది. చాక్‌పీస్ విద్యార్థులకు 'సమస్తమైన దిక్కులను నిర్దేశించగల చుక్కాని/ తరగతికి వెళ్లే ఉపాధ్యాయునికి ఊపిరి గుళిక/ ఉపన్యాసకులకు ఊతకర్ర'. భాస్కర్ దృష్టిలో ఈ భూమండలం మీద ఏకైక లోకైక దర్శనీయ స్థలం 'బడి'. 'సుద్దముక్క' తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక. ఇందులో అడుగడుగునా కవిత్వం, అణువణువునా నవత్వం, ప్రతివాక్యం ఆస్వాదయోగ్యం, అనుభవైకవేద్యం.

# ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి

వీబి రామ్ జీ కొత్త చట్టాన్ని రద్దు చేయాలిలి

కూలీల ఫొటో క్యాప్చర్ ను తీసెయ్యాలి

10 వారాల పెండింగ్ పేమెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

టెంట్, నీళ్లు,మెడికల్ కిట్ కనీస సౌకర్యాలు కల్పించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

సదాశివపేట్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద భారీ ధర్నా

అంబేద్కర్ విగ్రహం నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం ఎంపీడీవో హామీ

ఉగాదిలోగా బకాయి పేమెంట్ ఇవ్వకపోతే 25న జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తాం

సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుదాం


మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్






సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16-మార్చ్ -26:** కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కూలీల పొట్టగొట్టే విబి రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతులను కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి చుక్కా రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సదాశివపేటలో ఉపాధి కూలీలతో కలిసి భారీ ధర్నా ఎంపీడీవో కార్యాలయం దగ్గర నిర్వహించడం జరిగింది . ధర్నాకు ముందు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి భారీ ప్రదర్శన ఎంపీడీవో కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేకమైన విధానాలను మోడీ తీసుకువస్తూ ప్రజలపై భారాలు వేస్తున్నారని విమర్శించారు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలు జీతాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు రికార్డితే గాని దొక్కాడని పేద ప్రజల ఉపాధిని దెబ్బతీసే ఉపాధి హామీ పథకాన్ని తీసేయడం కోసమే నరేంద్ర మోడీ కుట్ర చేస్తున్నాడని అన్నారు. దీనికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి ఏమి కొత్త చట్టం ద్వారా కేంద్రము 90% నిధుల నుంచి 60 శాతం నిధులకు తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం మీద భారం వేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాదానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి 200 రోజులకు పనిని పెంచాలని డిమాండ్ చేశారు. రోజు కూలి కనీసం 600 కూడా రావటం లేదని అన్నారు. పెండింగ్లో ఉన్న పది వారాల పేమెంట్స్ వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూలీలకు కనీసం మెడికల్ కిట్టు,,పనిముట్లు, నీళ్లు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పాత చట్టంలో హక్కులు ఉంటే వాటన్నిటిని తొలగించే విధంగా నరేంద్ర మోడీ కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిదంగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పైన ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు ఉపాధి సమస్యలు పరిష్కారం కోసం 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తున్నామని ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు రెండు మూడు నెలలైనా కూలీలకు వేతనం లేక తీర ఇబ్బందులు పడుతున్నారు ఏ విధంగా బతుకు తారని ప్రశ్నించారు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు ఉపాధి కూలీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని సిపిఎం మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి హెచ్చరించారు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు ఉపాధి కూలీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో లక్ష్మి హామీని ఇవ్వడం జరిగింది ఎంపీడీవో పరిధిలో ఉన్న మంచినీళ్లు మెడికల్ గేట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు దళిత అంశాలు పరిష్కారం చేస్తామని అన్నారు మిగతా అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్ గౌడ్ యాదవ రెడ్డి భూషణం ఏషోబు ఖయ్యూం సుశీల ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా అయితే ఈ చిట్కాలను పాటించండి



సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది.

### నిమ్మరసం..

అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.

### సోంపు గింజలు..

ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

### చల్లని పాలు..

వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

# బేగంపేట ప్రకాష్ నగర్ లో సోమవారం కాంగ్రెస్ నాయకులు పర్వేజ్, సుజిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది.






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముస్లింలు వందల సంఖ్యలో హాజరై అల్పాహారం విందు స్వీకరించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో పండగలు మతసామరస్యశీ గా జరుగుతాయని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసతీష్ రెడ్డి,విశాల్ సుధం, తూము సంతోష్,అరుణ్, రమాదేవి, టోచర్, అయాజ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఏర్పాట్లకు స్థలం పరిశీలిస్తున్న చైర్ పర్సన్ , వైస్ చైర్ పర్సన్



సదాశివపేట, **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 16- మార్చ్ -26:** సదాశివపేట పట్టణంలో శ్రీరామనవమికి విద్యుత్ కాంతులను ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ ప్రతి శ్రీరామనవమికి డిజైన్ విద్యుత్ కాంతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దానిలో భాగంగా శ్రీరామ మందిరం ,గాంధీ చౌక్, శాస్త్రి రోడ్డు, బస్టాండ్, సుభాష్ రోడ్డు విద్యుత్ కాంతులను ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలననిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ నాయకులు శరత్ చంద్ర,గారెల తుల్జారాం, భరత్, లోపలికోట హనుమాన్ మందిరం ఆలయ కమిటీ నాగారం శ్రీనివాస్, లోపలి కోట పద్మశాలి అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.